ప్రజాశక్తి

ఆదివారం 11 మే 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మృత్యుహేల

- జాతీయ రహదారులు రక్తసిక్తం
- మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం
- వీరిలో ఇద్దరు ఆశాలు
- ఆడుకుంటూ బియ్యం డబ్బాలోకి దిగి బాలుడు మృతి
- ప్రమాదవశాత్తూ బావిలో పడి ప్రాణాలు వదిలిన యాచకుడు
- రోడ్డు ప్రమాద ఘటనల్లో ఏడుగురికి తీవ్ర గాయాలు

కంచికచర్లలో మరణించిన వినయ్‌కుమార్

ఉమ్మడి కృష్ణాజిల్లాలో శనివారం మృత్యువు వికటాట్టహాసం చేసింది. మొత్తం ఏడుగురిని బలికొంది. రోడ్డు ప్రమాదాల రూపంలో ఐదుగురిని, వేర్వేరు ఘటనల్లో ఇద్దరిని కబళించింది. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో చోటుచేసుకున్న ఈ ఘటనలు అందరినీ కలిచివేశాయి. జాతీయ రహదారులపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఐగురుగురు మరణించగా, మరో రెండు ఘటనల్లో ఇద్దరు చనిపోయారు. కృష్ణాజిల్లాలో నలుగురు మృత్యువాతపడగా, ఎన్‌టిఆర్ జిల్లాలో ముగ్గురు ప్రాణాలు విడిచారు. ఈ ఘటనల్లో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కృష్ణాజిల్లా గూడూరు మండలం తరకటూరు వద్ద జాతీయ రహదారిపై ఆటోను వెనుక నుండి కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు ఆశాలు మృతిచెందారు. మరో నలుగురు ఆశాలతోపాటు ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. అలాగే బాపులపాడు మండలం వీరవల్లి వద్ద జాతీయ రహదారిపై అదపు తప్పిన కారు డివైడర్‌కు అవతన ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొనడంతో ఇద్దరు స్నేహితులు చనిపోయారు. మరో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల వద్ద జాతీయ రహదారిపై ఓ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో వ్యక్తి మృత్యువాతపడ్డాడు. కంచికచర్లలోనే ఓ బాలుడు ఆడుకుంటూ బియ్యం డబ్బాలోకి దిగి ఊపిరాడక మరణించాడు. పెనుగంచిప్రోలులో ఓ యాచకుడు ప్రమాదవశాత్తూ బావిలో పడి మృతిచెందాడు.

మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆశాలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, మచిలీపట్నం అర్బన్, హనుమాన్‌జంక్షన్ (గన్నవరం), కంచికచర్ల, వత్సవాయి :

మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారి 65పై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఆశా వర్కర్లు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో నలుగురు ఆశ వర్కర్లు, ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. కృష్ణాజిల్లా గూడూరు మండలం తరకటూరు వద్ద జరిగిన ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మచిలీపట్నం రైల్వేస్టేషన్ సమీపంలోని శుభం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొనేందుకు కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం తాడంకి, గోపువానిపాలెం, మ్రిరివాడ గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు ఆటోలో బయలు దేరారు. తరకటూరు వద్దకు రాగానే ఎదురుగా వెళుతున్న ఆటోను వెనుక నుండి వస్తున్న కారు (మిగతా 2లో)

తరకటూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద దృశ్యం

ప్రమాదానికి గురైన ఆటో

వీరవల్లి వద్ద నుజ్జునుజ్జయిన కారులు; తరకటూరు వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన ఆటో డ్రైవర్ (ఫైల)

రాజధానిలో నిలిచిన భూ విక్రయాలు

- అదనపు సమీకరణతో అయోమయం
- అమరావతి పరిసరాల్లో పూర్తిగా మందగించిన లావాదేవీలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని నిర్మాణం వేగం పుంజుకోవడం వల్ల తమ భూములకు మంచి ధరలు వస్తాయని ఆశించిన భూ సమీకరణ రైతులకు నిరాశ మిగిలింది. రాజధాని గ్రామాల్లో గత రెండు నెలల కాలంలో భూ విక్రయాలు మందగించాయి. కొనుగోలుకు ఇతర ప్రాంత వాసులు ముందుకు రావడం లేదు. అంతేగాక రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తుండటంతో రాజధాని గ్రామాలకు వచ్చే కొనుగోలుదారుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రాజధాని గ్రామాల్లో భూ సమీకరణ కింద భూములు ఇచ్చిన రైతులు గజం కనిష్టంగా రూ.50 వేలు, గరిష్టంగా రూ.80 వేల వరకు చెబుతూ వచ్చారు. గత మార్చికు ముందు ఈ ధరలకు కొన్ని లావాదేవీలు జరిగాయి. అయితే రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం సిద్ధం కావడంతో రాజధాని గ్రామాల్లో ఒక్కసారిగా లావాదేవీలు నిలిచిపోయాయి. రెండో విడత మరో 44 వేల ఎకరాలను కూడా రాజధాని అవసరాలకు భూ సమీకరణకు తీసుకుంటున్నారని తెలియడంతో కొనుగోలు దారుల్లో గందరగోళం నెలకొంది. 44 వేల ఎకరాల భూమి కోసం తుళ్లూరు మండలం వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమితోపాటు అమరావతి మండలం వైకుంఠపురం, యండ్రాయి, పెదమద్దూరు, కర్లపూడి గ్రామాలను ఇప్పటికే ఎంపిక చేశారు. ఇప్పటికే అమరావతి మండలంలోని నాలుగు గ్రామాలను ఒక యూనిట్‌గా (మిగతా 2లో)

శ్రద్ధాంజలి

ఆప్యాయతానురాగాలతో, మాకు మమతానురాగాలను పంచి మా ఉన్నతికి అహర్నిశలు కృషిచేసి, మా భవితకు బంగారు బాటలు వేసిన మీరు మాకు దూరమై అనంతలోకానికి వెళ్ళిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గాలిమేలు హనుమాయమ్మ గారు
W/o పాపారావు గారు
మరణం : 29-04-2025

కుమారుడు
గాలిమేలు చలపతిరావు
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : ది.11-05-2025 ఆదివారం వత్సవాయి మండలం, శింగవరం గ్రామంలోని మా స్వగృహమునందు జరుగును.

అంతర్ జిల్లా ద్విచక్ర వాహన దొంగల అరెస్టు

రూ.21.46 లక్షల విలువైన 50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

వార్త 3లో

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

విలేకర్లు కావలెను

ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరం (ఎన్‌టిఆర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విలేకరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్‌లు)
- విజయవాడ రూరల్
- పెనుగంచిప్రోలు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- బాపులపాడు
- పెదపారుపూడి
- గూడూరు
- కృత్తివెన్ను
- మోపిదేవి
- పెడన

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

13న చలో ఆర్‌టిఐ కమిషనరేట్

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్‌లో హియరింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని, కమిషన్ సక్రమంగా నడిపించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన మంగళగిరి లోని రాష్ట్ర సమాచార కార్యాలయం వద్ద చలో ఆర్టీఐ కమిషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది నుంచి సిఐ సి.భాష నిరంకుశంగా వ్యవహరిస్తూ కేసులు పరిష్కారం చేయకుండా, ఎవరిని కలవకుండా, వెయిటింగ్ రూమ్ ఇవ్వకుండా, కనీసం బాత్ రూమ్ కూడా ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలను వేధిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్,లోకాయుక్త కార్యకర్తలు, అభిమానులుపెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రాజధానిలో నిలిచిన భూ విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 9600 ఎకరాలను రెండో విడత పూలింగ్‌లో మొదటిదశ సమీకరణకు నిర్ణయించారు. ఈమేరకు నాలుగు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రైతుల నుంచి సానుకూలతను తీసుకున్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రైతులకు భరోసాగా ఉండి గ్రామసభలను నిర్వహించారు. అలాగే వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో సమీకరణ సభలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. మూడో విడత తాడికొండ మండలంలో మరో నాలుగు గ్రామాలను, పెదకాకాని మండలంలో రెండు గ్రామాలను, మంగళగిరి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం 14 గ్రామాల్లో రెండో విడత సమీకరణ జరగనుంది. రాజధాని ప్రాంతానికి నూతన రైల్వే లైను, అంతర్జాతీయ విమానాశ్రయం, అవుటర్ రింగ్ రోడ్డు తదితర అవసరాల కోసం 44 వేల ఎకరాలను తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే ఈసమీకరణ ఇంకా ఎంత వరకు కొనసాగుతుంది? సమీకరణలో తీసుకున్న భూములకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఎప్పటికి ఇస్తారు? అనే అంశాలపై ఇప్పటి వరకు అధికారికంగా ఎటువంటి ప్రకటనలూ రాలేదు. రాజధాని గ్రామాల్లో 2015లో జరిగిన భూ సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లను ఇప్పటికీ ఇవ్వలేదు. ఇప్పటికే 10 ఏళ్లు పూర్తయింది. భవిష్యత్తులో పాలనపరంగా ఏమాత్రం మార్పులు జరిగినా అనేక ఇబ్బందులు వస్తాయని రైతులు భయపడుతున్నారు. ఈనేపథ్యంలో రాజధాని పరిసర మండలాలతోపాటు 10 ఏళ్ల క్రితమే భూ సమీకరణ జరిగిన గ్రామాల్లో కూడా ప్రస్తుతం భూ లావాదేవీలన్నీ పూర్తిగా మందగించాయి. రాజధానిలో భూ సమీకరణ వల్ల రైతులకు ధరలు పెరిగినా ఇంతవరకు అభివృద్ధి చేసిన ప్లాట్లు అప్పగించకపోవడంతో కొనుగోలు దారుల్లో పలు సందేహాలు ఏర్పడ్డాయి. దీంతో రాజధాని గ్రామాలకు కొనుగోలుదారులు అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నారు. 2015లో భూ సమీకరణలో తీసుకున్న 34,689 ఎకరాలతోపాటు ప్రభుత్వ భూములు మరో 17 వేల ఎకరాలు కూడా రాజధానికి వినియోగించుకునేందుకు సిఆర్‌డిఎ తన అధీనంలోకి తీసుకుంది. మొత్తంగా 51 వేల ఎకరాలు రాజధానికి సిద్ధం చేయగా, ఇంకా 44 వేల ఎకరాలు కూడా సమీకరణకు తీసుకుంటున్నారన్న వార్తలు సామాన్య, మధ్య తరగతి కొనుగోలు దారుల్లో అయోమయాన్ని పెంచింది. ప్రస్తుతం అన్ని ప్రాజెక్టులు, నిర్మాణాలు పూర్తయ్యే వరకు వేచి ఉంటే ఇంత కన్నా మంచి ధరలు వస్తాయని, మరో మూడేళ్లు వేచి ఉండక తప్పదని రాజధానిలో సమీకరణలో భూములు ఇచ్చిన రైతులను అమరావతి జెఎసి నాయకులు నమ్మిస్తున్నారు. అప్పుడు మంచి ఫలితాలు వస్తాయని భరోసా ఇస్తున్నారు. అలా వేచి ఉండలేని వారు ప్రస్తుతం ఉన్న ధరలకు అమ్ముకోవచ్చని అంటున్నారు. దీంతో తక్కువ ధరకు అమ్ముకోలేక, తాము ఆశించిన ధరకు కొనే వారు లేక రైతులు అయోమయంలో చిక్కుకున్నారు.



మృత్యుహేల

(మొదటి పేజీ తరువాయి)

బలంగా ఢీకొట్టింది. ఆటోను రోడ్డుపై కొంత దూరం ఈడ్చుకుంటూ వెళ్లింది. దీంతో ఆటో అదుపుతప్పి రోడ్డుపై పల్టీలు కొడుతూ వెళ్లి రోడ్డుపక్కన డ్రైన్ వద్ద ఆగింది. ఈ ఘటనలో ఆటోలోని ఆశాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. ఈప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామానికి చెందిన తాడేపల్లి విజయలక్ష్మి (45), తాడంకి గ్రామానికి చెందిన ఊటుకూరి దుర్గ (40) అక్కడికక్కడే మృతిచెందారు. తాడంకి గ్రామానికి చెందిన శాఖమూరి శ్రీవాణి, మాగంటి సుజాత, మద్రివాడకు చెందిన గుండె నాగమల్లేశ్వరి, గుండె నిర్మల జ్యోతి, ఆటో డ్రైవర్ మెరుగుపల్లి శ్రీ మనోజ్ తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్య సిబ్బంది సకాలంలో ప్రాథమిక చికిత్స అందించడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. ఆశాలు కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పని చేస్తున్నారు. గూడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డున పడ్డ కుటుంబాలు

రోడ్డు ప్రమాదం రూపంలో ఆశాలను మృత్యువు కబళించడంతో వారి కుటుంబాలు రోడ్డునపడ్డాయి. కుటుంబ భారాన్నంతా నెట్టుకొస్తున్న విజయలక్ష్మి, దుర్గ మృతితో వారి పిల్లలు అనాథలుగా మారారు. విజయలక్ష్మి భర్త గత జనవరిలోనే గుండెపోటుతో మరణించాడు. భర్త చేనిపోవడంతో కుటుంబం విజయలక్ష్మి మీదే ఆధారపడి ఉంది. వారికి ఇద్దకు కుమారులు, కుమార్తె ఉన్నారు. తల్లిదండ్రుల మృతితో పిల్లలు అనాథలయ్యారు. దుర్గను ఆమె భర్త చాలా కలం క్రితమే వదిలేశాడు. దీంతో తన కుమార్తె, కుమారుడిని తన కష్టార్జితంతో చదివించుకుంటోంది. దుర్గ మృతితో ఆ ఇద్దరు పిల్లలు కూడా ఉన్న దిక్కును కోల్పోయారు. మచిలీపట్నం ఆస్పత్రి వద్ద ప్రాంగణం వద్ద కుటుంబ సభ్యులు, పిల్లల ఆర్తనాదాలు చూపరులను కంట తడి పెట్టిస్తున్నాయి. మృతుల కుటుంబ సభ్యుల రోదనలతో ఆస్పత్రి వద్ద విషాద వాతావరణం నెలకొంది. పోస్టుమార్డం అనంతరం మృతదేహాలను వారి స్వగ్రామాలకు తరలించారు.

ఆశాలతో ఆస్పత్రి ప్రాంగణం కిటకిట

మచిలీపట్నం ఆస్పత్రి ప్రాంగణం ఆశా కార్యకర్తలతో కిటకిట లాడింది. ప్రమాదం గురించి తెలుసుకున్న జిల్లా నలుమూలల నుండి ఆశాలు పెద్ద సంఖ్యలో ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మృతదేహాలను చూసి కన్నీరు పెట్టుకున్నారు. తోటి కార్యకర్తలకు జరిగిన ప్రమాద సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆంధ్రప్రదేశ్ ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎ.కమల, కుమారి తదితరులు నేతత్వంలో అటు వైద్యలతోను, ఇటు పోలీసులు, అధికారులతోనూ సంప్రదింపులు జరుపుతున్నారు. కారుకు ఉన్న బీమా ఆధారంగా మతులకు న్యాయం జరిగేలా న్యాయవాదులతో సంప్రదిస్తున్నారు.

మట్టి ఖర్చులకు సాయం

కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శర్మిష్ఠ మానవతా దక్పథంతో మతుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున మట్టి ఖర్చులకు సహాయం చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ తరపున రెండు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున సాయం చేయనున్నట్లు యూనియన్ నాయకులు వెల్లడించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కోరారు. సిఐటియు కృష్ణాజిల్లా అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, ఆశా వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ధనశ్రీ, జిల్లా నాయకులు బూర సుబ్రహ్మణ్యం, పి.చంద్రపాల్, మండల కార్యదర్శి చిరువోలు జయరావు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.శివ నాగేంద్రం ఆస్పత్రి వద్ద ఆశలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో అండగా నిలబడ్డారు.

మచిలీపట్నం ఆస్పత్రి వద్ద జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఆశాలు, యూనియన్ నాయకులు



మచిలీపట్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆశాలు

కారు అదుపుతప్పిన ఘటనలో ఇద్దరు మృతి

కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. పోలీసుల కథనం ప్రకారం.. హనుమాన్ జంక్షన్ నుంచి విజయవాడకు అతివేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని రోడ్డు అవతలకు దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హనుమాన్ జంక్షన్‌కు చెందిన మూడేడ్ల ధీరజ్ (37), చీన నవీన్ (35), మరో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో చిన్న ఆవుటపల్లిలోని పిన్నమనేని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ధీరజ్, నవీన్ మరణించారు. ఇద్దరు చిన్నారులు చికిత్స పొందుతున్నారు. మృతుల్దిరూ స్నేహితులని చెబుతున్నారు. కారు టైరు పంక్చర్ కావడమే ప్రమాదానికి కారణమని చెబుతున్నారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా రోడ్డుపై అడ్డంగా ఉన్న వాహనాలను తొలగించారు. వీరవల్లి ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద స్థలాన్ని కృష్ణాజిల్లా ఎస్‌పి ఆర్.గంగాధర రావు పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రమాదానికి గురైన వాహనాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆడుకుంటూ బియ్యం డబ్బాలో దూరిన బాలుడు ఊపిరాడక మృతి

ఆటలాడుకుంటూ ఏడేళ్ల బాలుడు బియ్యం డబ్బాలో దాక్కొని ఊపిరాడుక మరణించిన సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్లలో చోటుచేసుకుంది. కంచికచర్ల ఎస్ఐ బోనగిరి రాజు కథనం ప్రకారం... కంచికచర్ల అరుంధతి కాలనీకి చెందిన ఉలవలపూడి పవన్ కుమార్ బ్యాటరీ కంపెనీలో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు వినయ్ కుమార్ ఒకటో తరగతి చదవి పూర్తయింది. శుక్రవారం మధ్యాహ్నం ఆటలాడుకుంటున్న వినయ్ కుమార్ కనిపించలేదు. దీంతో విస్తృతంగా గాలించారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి బాలుడి కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. సిసి ఫుటేజీలు పరిశీలించారు. తల్లిదండ్రులు సైతం ఇంటి పరిసరాల్లో వెదికారు. ఇల్లు శుభ్రం చేసుకునేందుకు ఇంట్లో వస్తువులు డాబా పైన ఉంచారు. బాలుడి కోసం గాలిస్తున్న తల్లిదండ్రులు శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో డాబాపై ఉంచిన బియ్యం డబ్బాను పరిశీలించి బరువుగా ఉండటంతో మూత తీసి చూశారు. బియ్యం డబ్బాలో వినయ్ కుమార్ విగతజీవిగా కనిపించాడు. ఆటలాడుకుంటూ బియ్యం డబ్బాలో దూరాగా, మూత పడిపోవడంవల్ల ఊపిరాడక మరణించినట్లు భావిస్తున్నారు. డబ్బాలో మరణించిన బిడ్డనుచూసి తల్లిదండ్రులు బావురుమన్నారు. కంచికచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

బైక్ అదుపుతప్పి రహదారి పక్క రైలింగ్‌ను ఢీకొనడంతో ఓ వ్యక్తి మరణించాడు. ఈ సంఘటన ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల బైపాస్ రోడ్‌లో జరిగింది. కంచికచర్ల పోలీసుల కథనం ప్రకారం... రెండు రోజులు సెలవులు రావడంతో హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న మహమ్మద్ రఫీ యూజ్ జామాన్ (47) బైక్‌పై విజయవాడ బయలుదేరాడు. శనివారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో కంచికచర్ల బైపాస్ వద్దకు వచ్చేసరికి బైక్ అదుపుతప్పి 65వ నంబర్ జాతీయ రహదారి పక్క రైలింగ్‌ను ఢీకొన్నాడు. బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ 20 మీటర్ల దూరం వెళ్లి పడింది. కంచికచర్ల పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కంచికచర్ల ఎస్ఐ బోనగిరి రాజు తెలిపారు.

బావిలో పడి యాచకుడు దుర్మరణం

ఓ గుర్తు తెలియని యాచకుడు ప్రమాదవశాత్తూ బావిలో పడి మరణించాడు. ఈ సఘటన ఎన్‌టిఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... పెనుగంచిప్రోలు గ్రామంలోని నూతలపాటి అంజి వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తూ పడి ఓ గుర్తు తెలియని యాచకుడు (40) పడి మరణించాడు. ఆ యాచకుడి వివరాలు తెలిసిన వారు పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఎస్ఐ అర్జున్ కోరారు.

వీరవల్లి వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్నకృష్ణాజిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరరావు

డిఎంహెచ్ఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - తుళ్లూరు : గుంటూరు జిల్లా ఇన్ ఛార్జ్ వైద్య ఆరోగ్యశాఖాధికారి, ఇమ్యునైజేషన్ అధికారి ఎ శ్రావణ్ బాబు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తుళ్లూరు2, అనంతవరం సచివాలయంలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

పేరు మార్పు / సవరణ

నేను పైడిమళ్ళ శ్రీనివాస్ S/o పైడిమళ్ళ చంద్రశేఖర్ (లేట్), నివాసం : డోర్ నెం. 32-8-77ఎ, క్రిష్ణసాయి టవర్స్, 3వ ఫ్లోర్, ప్లాట్ నెం.203, శిఖామణి సెంటర్, గిరిపురం, విజయవాడ.

నా యొక్క ప్రస్తుత సర్టిఫికెట్‌లో నా తండ్రిగారి పేరు పైడిమళ్ళ చంద్రశేఖర్ అని నమోదు కాబడినది. ఇప్పుడు మా తండ్రిగారి పేరు సవరణ చేయగా **పైడిమళ్ళ శ్రీనివాస్ S/o పైడిమళ్ళ చంద్రయ్య (PAIDIMALLA SRINIVAS S/o PAIDIMALLA CHANDRAIAH)** అని మా తండ్రిగారి పేరు ప్రభుత్వ సర్వీసు రికార్డు ప్రకారం సవరణ చేయుట జరిగింది. ప్రస్తుత మరియు భవిష్యత్ సవరణల కొరకు.

గ్రామపంచాయతీ కార్యాలయం, కవుతరం

బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. /2025 **తేది : 10-5-2025**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, కవుతరం గ్రామపంచాయతీ వారి ఉప్పలపాటి వారి చెరువు గట్లను సదరు చెరువులోని మట్టితో 2808 క్యూబిక్స్‌తో చెరువుగట్లు బలపరిచి మిగిలిన మట్టిని చెరువు లోపల చెరువు చుట్టూ గట్టు నుండి 7 మీటర్లు వదిలి అక్కడి నుండి చెరువులో రెండు అడుగులు లోతు మాత్రం త్రవ్వుకొనుటకు మట్టి బహిరంగ వేలం నిర్వహించుకొనుటకు శ్రీ కలెక్టర్ (పం.వి.) కృష్ణా, మచిలీపట్నం వారుComputer No.992993/2025 Pts.1 తేది : 9-5-2025 ద్వారా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వులను అనుసరించి ది. 14-5-2025వ తేదీ బుధవారం ఉదయం 11 గం.లకు కవుతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించ బడును. మిగిలిన విషయములు కార్యాలయం పనిచేయు వేళలలో వచ్చి అడిగి తెలుసుకొనగలరు.

ధరావత్తుగా రూ.25,000/- చెల్లించి పాటలో పాల్గొనవలెను.

బి.లోక రాజు
గ్రామ స్పెషల్ ఆఫీసర్, కవుతరం

ఎ. జయలక్ష్మి
పంచాయతీ కార్యదర్శి, కవుతరం.

బైక్‌ల చోరీ కేసులో నిందితుల అరెస్టు

- 50 బైక్‌లు స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు : బైక్‌లు చోరీ చేసిన నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి ఆర్. గంగాధరరావు తెలిపారు. కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కృష్ణా, గుంటూరు, ఎన్‌టిఆర్, బాపట్ల, ఏలూరు జిల్లాలో గత కొంతకాలంగా బైక్‌లు చోరీలకు గురవుతుండడంతో పోలీస్ సిబ్బంది ఒక టీంగా ఏర్పడి బైక్‌లు చోరీ చేసే నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు మచిలీపట్నంకు చెందిన మొహమ్మద్ రిజ్వాన్, కోడూరు మండలంకు చెందిన సుబ్బారావు, ఎ. బాషా, పూర్ణచంద్రలను అదుపులోకి తీసుకొని విచారించగా చోరీలు చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన కంకిపాడు ఎస్ఐ సందీప్, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి గంగాధరరావు

సింగలూరుపై నిఘా నేత్రం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండలం సింగలూరు గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ఆ గ్రామస్తులే స్వయంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. గుడ్లవల్లేరు పోలీస్ స్టేషనులో శనివారం ఏడు సిసి కెమెరాలను శ్రీ భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఎస్పి ఎస్ వి వి సత్యనారాయణకు ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. దాత హైదరాబాదుకు చెందిన ఎ.పి. సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల అధినేత డాక్టర్ జి.విజయ్ శ్రీనివాస్ ఈ రూ.55వేల ఖరీదైన సీసీ కెమెరాలను తమ గ్రామానికి అందించారని శ్యామ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాల వెంకటేశ్వరరావు సింగలూరు గ్రామస్తులు మాచర్ల రమణయ్య, ఉద్దంటి నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

5న ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర కౌన్సిల్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- కలెక్టరేట్ (కృష్ణా) : జూన్ 5వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పి.రాము తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవంతం సన్నాహక సమావేశం కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షులు పి రాము ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నం అర్బన్ బ్యాంకు మీటింగ్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశంకు సంబంధించి జిల్లాలోని అన్నితాలూకా యూనిట్లు సమాయత్తంగా వుండాలన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా కార్యదర్శి తోట వరప్రసాద్ కోశాధికారి సురేష్ నాయక్, జి.శ్రీనివాసరావు, రామా రావు, సలీం సత్యనారాయణ, పవన్ కుమార్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పార్కు ప్రారంభిస్తున్న ఆలపాటి, యార్లగడ్డ

ఎంఎస్‌ఎంఇ పార్క్ ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం, వీరపనేనిగూడెం గ్రామంలో ఏర్పాటు అవుతున్న ఈ ఎమ్ఎస్ఎంఈ పార్క్‌ను ఎమ్మెల్సీ ఆల పాటి రాజేంద్రప్రసాద్ శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది కేవలం ఓ పార్క్ ప్రారంభం కాదని, ఇది గన్నవరం భవిష్యత్తుకి బలమైన బీజం అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త" కార్యక్రమం కింద, ప్రతి నియోజకవర్గంలో ఒక పార్క్ ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ. 46.90 ఎకరాల్లో ఏర్పడు తున్న ఈ ఎమ్ఎస్ఎంఈ పార్క్ ఉపాధికి కేంద్రబిందు వవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగునీరు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నుంచి చల్లపల్లి వెళ్లే రోడ్డులో జవ్వారు పేట పెట్రోల్ బంక్ వద్ద మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. డ్రైనేజీ పొంగి రోడ్డు మధ్య వరకు దుర్గంధంతో కూడిన నీరు వచ్చేయడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సులు, కార్లు పెద్ద పెద్ద వాహనాలు ఈ మురుగు నీరు దాటి వెళ్ళేటప్పుడు పక్కనున్న వారిపై పడి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ఈ ప్రాంతంలో డ్రైనేజీలను శుభ్రం చేయించి మురుగునీటి ముంపు నుంచి విముక్తి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

సంఘీభావం తెలుపుతున్న దృశ్యం

సైనికులకు సంఘీభావంగా ర్యాలీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఉగ్రవాదంపై పోరాడుతూ అమరవీరులకు సైనికులకు చల్లపల్లిలో అఖిలపక్ష ప్రజాసంఘాల నేతలు, అధికారులు నివాళు లు అర్పించారు. శనివారం స్థానిక ప్రధాన సెంటర్లో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు జోహార్ అర్పించారు. ఉగ్రవాదాన్ని తలముట్టించేందుకు చేస్తున్న సైనిక చర్యకు సైనికులకు సంఘీభావం ప్రకటించారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు, వి.సీతారామరాజు, టీచర్ చైతన్య డిఆర్ఓ సిసి తూము వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ మున్నెన్న నాని, దాసరి సీతారామరాజు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-పామర్రు : ఘంటసాల కళా పీఠం ఆధ్వర్యంలో శనివారం పామర్రు లోఎన్టీఆర్ ప్రతిభ పురస్కార వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాటలు, సంగీతం లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘంటసాల కళా పీఠం సభ్యులు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ.బొడ్డు శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, యుటిఎఫ్. కార్యదర్శి లంక నరేంద్ర, గౌరవ అధ్యక్షులు కోటి పాండురంగారావు, రిటైడ్ ప్రిన్సిపాల్ ముక్తేశ్వరరావు, గురుస్వామి బాపట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మోపిదేవి మండలం వెంకటాపురం నుంచి వెతకల్లేపల్లి వరకు నూతన రహదారి నిర్మాణానికి పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ద్వారా రూ 2.60 లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ కు ఆ ప్రాంతవాసులు కతజ్ఞతలు తెలిపారు. శనివారం మోపిదేవి మండల టిడిపి జనసేన పార్టీల ప్రజా ప్రతినిధులు అవనిగడ్డ బుద్ద ప్రసాద్ కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్యేను కలసి ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మోపి దేవి వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు మొరాల సుబ్బారావు, పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత ఏడాది నవంబర్లో ఘంటసాల మండలం బిఎస్‌పి కార్యకర్త సిద్దెల చందుపై దాడి చేసిన జనసేన పార్టీ నాయ కుడు కోన రాజ శేఖర్ ఇతర నిందితులను తక్ష ణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ అవనిగడ్డ డిఎస్పి కార్యాలయంలో బహుజన సమాజ్వాద పార్టీ జిల్లా అధ్యక్షులు గుంటూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ 16న ఘంటసాల మండలంలో సిద్దెల చందు అనే బహుజన సమాజ వాద పార్టీ కార్యకర్తపై ఘంటసాల మండలం జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గా చెప్పుకునే కోన రాజశేఖర్ అతని కుటుంబ సభ్యులతో కలిసి చందు పై దాడి చేయగా ఘంటసాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. అయితే ఆ ఫిర్యాదును అప్పట్లో పోలీసులు తీసుకోలేదని, దీనితో బాధితుడు తరఫున న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించగా కోర్టు వారు ఏప్రిల్ 17న కేసు నమోదు చేయవలసిందిగా ఘంటసాల పోలీస్ వారికి ఆదేశాలు ఇవ్వడంతో పోలీసు వారు కేసు నమోదు చేశారు కానీ ఇప్పటివరకు ఏ ఒక్క నిందితుడిని అరెస్టు చేయలేదని తెలిపారు. ఈ సంఘటనకు కారకులైన నిందితులను తక్షణమే అరెస్టు చేసి బాధితుడు చందుకు న్యాయం చేయాలని కోరారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దాల బాలయ్య నియోజకవర్గ అధ్యక్షులు వంగలపాటి వెంకటేశ్వరరావు జిల్లా నాయకులు గుంటూరు కార్తిక్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తున్న దృశ్యం

ఉపాధి కార్మికులకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - నందివాడ : మండలంలోని ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద పనిచేస్తున్న కూలీలకు శనివారం ఇలపర్రు ప్రభుత్వ వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం సిహెచ్ కరుణమ్మ మాట్లాడుతూ, వేకువ జామునే పనులు చేసుకోవాలని కూలీలకు సూచించారు. ఎండ వేడిమి పడకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించా లన్నారు. తరచూ నీరు తాగాలని, ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆశా కార్యకర్త కె.కనకదుర్గ, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గాభవాని, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల మృతి బాధాకరం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఆశ వర్కర్లు దుర్గ, విజయలక్ష్మి మృతిచెందడం బాధాకరమని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మెరుగు బాలాజీ అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఆశాలు మచిలీపట్నం ఆశ వర్కర్ సమావేశానికి వెళ్లి మార్గమధ్యంలో ఆటోను కారు ఢీకొనడంతో మృతిచెందడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆశ వర్కర్ల సంఘం అధ్యక్షురాలు డొక్కు కోమలి, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.

క్వారీ కాలుష్యం నుండి భూములను కాపాడండి

ఎంఎల్‌ఎ సౌమ్యకు రైతుల వినతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల రాతి క్వారీలు, క్రషర్లు నుండి వచ్చే దుమ్ము ధూళి కాలుష్యం నుండి పంట పొలాలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు విజ్ఞప్తి చేశారు. పరిటాల పరిధిలో రాతి క్వారీల సమీపంలో సుమారు 300 ఎకరాల బాధిత రైతులు 50 ఏళ్ళుగా సాగు చేస్తున్నారు. అయితే ఈ ప్రాంతంలో రాతి క్వారీల నిర్వాహకులు నిబంధనలు గాలికొదిలేసి ఇష్టారీతిన క్వారీయింగ్ చేయటం వల్ల, రాతి క్వారీలు, క్రషర్లు నుండి వచ్చే దుమ్ము ధూళి కాలుష్యం వల్ల పంటలు పండకపోగా వ్యవసాయ భూములు కూడా సారం కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయం పై ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోలేదని బాధిత రైతులు వాపోతున్నారు. ఒక పక్క పంటలు పండక తీవ్రంగా నష్టపోతున్నా, మరో పక్క అయితే కుటుంబ అవసరాలకు భూములు అమ్ముకోవాలనుకుంటే క్వారీ యజమానులు, రాము భూములు అమ్ముకోనీయకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. క్వారీ, క్రషర్లు నుండి వచ్చే దుమ్ము ధూళి కాలుష్యం నుండి పంటలు, భూములు కాపాడటంలో పాటు క్వారీ యజమానులు నుండి బెదిరింపులు, వేధింపులు ఆపేదెలా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలనేలా సహకరించాలని బాధిత రైతులు శనివారం నందిగామ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు వినతిపత్రం అందజేశారు.

ఎంఎల్‌ఎ సౌమ్యకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

రోడ్లపై పశువులను వదిలితే జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పరిధిలో రోడ్లపైకి ఆవులను వదిలితే సంబంధిత యజమానులకు రూ.10వేలు జరిమానా విధిస్తున్నట్లు నగర కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రోడ్లపై పశువులను వదిలిపెట్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, ప్రమాదాలు సంభవించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆవులను రోడ్లపై వదిలిపెట్టకుండా నియంత్రించేందుకు అజిత్‌సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కాటిల్ షెడ్‌లో గోవుల ఆరోగ్య సంరక్షణ కోసం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్.రెడ్డి పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ రోడ్లపై పశువులను వదిలిపెట్టకుండా సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం, పర్యావరణం పరిరక్షణే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని అన్నారు.

కబడ్డీ ఉచిత కోచింగ్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో శ్రీ చైతన్య స్కూల్ గ్రౌండ్‌లో ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శనివారం నుండి ఉచితంగా కబడ్డీ కోచింగ్ క్యాంపును నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపును ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. ఈ క్యాంపు ద్వారా విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. క్రీడలపట్ల ఆసక్తి ఉన్న ప్రతి విద్యార్థి, యువకుడు, యువతీ ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని అన్నారు. ఉచిత కబడ్డీ కోచింగ్ క్యాంపు నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా ఎంఎల్‌ఎ అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజా, కబాడీ కోచ్ శ్యామ్, కర్రసాము కోచ్ నరేష్, మహిళల కోచ్ రమ్య, అసిస్టెంట్ బ్యాడ్మింటన్ కోచ్ జీవన్, గాలం శ్రీను, బాల, కోటి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కర్లపాటి ట్రస్ట్ సేవలు అభినందనీయం : మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: నానాటికి విస్తరిస్తున్న కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు, గత ఐదు సంవత్సరాలుగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రస్ట్ ఆర్థిక వనరుల మేరకు భవిష్యత్తులో కూడా తమ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. పౌష్టికాహారాన్ని ఐదుగురు బాలలకు, ఐదుగురు వయోవృద్ధులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చారుగుండ్ల లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు, ట్రస్ట్ సిబ్బంది, శ్రేయస్సు ప్రతినిధి రాజశేఖర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రిని పరిశీలించిన ఇఒ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ ఇంద్రకీలాద్రిపై వివిధ ప్రాంతాలు పరిశీలించారు. శనివారం ఉదయం మొదటగా శ్రీ దుర్గా స్నానఘాట్ పరిశీలన చేసి, పవిత్ర కృష్ణా నదిలో నీటిమట్టం తగ్గుతున్నందున యాత్రికుల సౌకర్యార్థం జల్లు స్నానాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. స్నానాల రేవులో మహిళా యాత్రికుల నిమిత్తం దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు మరమ్మతులు పూర్తి చేసి త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్యం విషయంలో మరింతగా చర్యలు తీసుకొని శుభ్రంగా ఉంచాలని పారిశుధ్య విభాగం వారిని ఆదేశించారు. దుర్గా ఘాట్లో కొబ్బరికాయలు, పూజా సామాగ్రి వగైరా అమ్మే హాకర్స్‌ని ఒక క్రమపద్ధతిలో పెట్టాలని, యాత్రికులకు విక్రయించే ధరల విషయంలో తేడా ఉండకూడదని లీజెస్ సిబ్బందికి ఆదేశించారు. తలనీలాలు సమర్పించే యాత్రికులకు కేశ ఖండనశాలలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, వారితో మర్యాదగా మెలిగేలా చూడాలని కేశ ఖండనశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. కుమ్మరిపాలెం సెంటర్‌లో గల ఖాళీ స్థలం గురించి ఇంజినీరింగ్ అధికారులను అడిగి, భక్తుల సౌకర్యార్థం రూపొందించిన ప్రతిపాదనల స్థితి తెలుసుకున్నారు. మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్ ఎదురుగా గల కొండ ప్రాంతం పరిశీలించి, రెండవ ఘాట్ రోడ్ గురించి రూపొందించిన ప్రతిపాదనలు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆలయ భద్రతలో కీలకమైన శివాలయం దిగువ మెట్లు, రుద్రాహోమం మండపం ప్రాంతం పరిశీలన చేసి, ఉత్తరం వైపు మెట్లు దారిలో, గతంలో ఉన్న సిబ్బంది నివాస సముదాయం ప్రాంతం భద్రత రీత్యా ఉపయోగంలోకి తీసుకురావాలని, పరిశీలన చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.

సిబ్బందిని ఆరా తీస్తున్న ఇఒ శీనా నాయక్

సమ్మె జయప్రదం చేయాలని కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ :

ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక గిరిపురం శిఖామణి సెంటర్లో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో భవన నిర్మాణ రాడ్ బెండర్స్ కార్మికులకు లేబర్ కోడ్స్ ప్రమాదంపై శనివారం బుక్ లెట్స్, కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర నాయకులు విబి రాజు మాట్లాడుతూ కార్మికులకు ఉరితాళ్లుగా తయారైన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి బి బెనర్జీ, నాయకులు వి గురుమూర్తి, కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
మైలవరం : ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ.600 రూపాయలు, 200 రోజులు పని దినాలు కల్పించాలని దళ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మైలవరం మండలం లోని బాడవ, పుల్లూరు, దాసులపాలెం, మైలవరం లోని పలు గ్రామాల్లో శనివారం ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాలలో కూలీలను వారి ఇబ్బందుల గురించి తెలుసుకున్నారు. వారు తమ సమస్యలను నాయకులకు వివరించారు. అనంతరం కోట కళ్యాణ్ మాట్లాడారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.నాగరాజు, ఉపాధ్యక్షులు పి.ఆనందరావు, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్రాల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు రుక్మిణి, జమలమ్మ, లంక వెంకటేశ్వరరావు ఉపాధి కూలీలు పాల్గొన్నారు. **తిరువూరు :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం సిపిఎం కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బలగాని వెంకటేశ్వరావు, మోటూరు చింతయ్య, ఆకుల రవి, కార్యకర్తలు పాల్గొన్నారు

విజయవాడ శిఖామణి సెంటర్లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

మైలవరంలో ఉపాధి కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు కళ్యాణ్, ఎన్‌సిహెచ్, తదితరులు

12న తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 12వ తేదీన తిరువూరు డివిజన్‌లోని మండలాలకు చెందిన ప్రజల సౌకర్యార్థం తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) జిల్లా స్థాయి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని తిరువూరు డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తిరువూరు బస్టాండ్ వెనుక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉదయం 10 గంటల నుండి అర్జీల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు. తిరువూరు డివిజన్‌తో పాటు మిగిలిన ప్రాంతాల ప్రజలు కూడా తిరువూరులో అర్జీలు సమర్పించవచ్చని.. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో కూడా అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎప్పటి మాదిరిగానే డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

వృద్ధురాలికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

వృద్ధాశ్రమంలో మాతృ దినోత్సవ వేడుకలు

విజయవాడ : మాతృ దినోత్సవం సందర్భంగా ఉమెన్ వరల్డ్ ఆర్గనైజేషన్, శ్రీస్నేహ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక విజయ హాస్పిటల్ వద్ద ఉన్న అమ్మా ఓల్డేజ్ హోమ్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధ మహిళల చేత కేకు కట్ చేయించారు. 20 మంది అమ్మలకు మామిడి పండ్లు, ఖర్జూర పండ్లు, స్వీట్లు, సమోసాలు అందజేశారు. మాజీ కార్పొరేటర్లు అవనిగడ్డ సునీత, యాదల శ్రీనివాసరావు , ప్రతినిధులు హెబ్సీ, లహరి, సునీతారెడ్డి, మీనా, వరలక్ష్మి, విజయ పాల్గొన్నారు.

కెనరా రోబెకో నుంచి మల్టీ అసెట్ ఫండ్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కెనరా రోబెకో సంస్థ నుండి మల్టీ అసెట్ ఫండ్ విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఎం. ధనుంజయ్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయం నందు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మ్యూచువల్ మార్కెట్లు బాగా పనిచేస్తున్నప్పుడు ఆల్ఫాను ఉత్పత్తి చేయడం, మార్కెట్ ఒడిదుడుకులు ఉన్న కాలాల్లో నష్టభయాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్న ఓపెన్-ఎండ్ హైబ్రిడ్ ఫండ్ అయిన కెనరా రోబెకో మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌ను విడుదల చేసినట్లు తెలిపారు.. ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సాధనాలు, రుణం, మనీ మార్కెట్ సాధనాలు, గోల్డ్ ఇటిఎఫ్‌లు, సిల్వర్ ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ పథకం అన్నారు., ఈ ఫండ్.. యాక్టివ్ మల్టీ అసెట్ కేటాయింపు వ్యూహం మార్కెట్ పరిస్థితులను అధిగమించటం లక్ష్యంగా పెట్టుకుంది అని తెలిపారు.. కొత్త ఫండ్ ఆఫర్ ఈ నెల 9న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి 23న ముగుస్తుందని తెలిపారు.

చెత్త డంపింగ్ యార్డు లేక ఇబ్బందులు

కాల్వల్లో తీసిన మట్టిని ఎత్తని దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయతీలో మురుగు కాలువల్లో తీసిన మట్టి కుప్పలు.. రోడ్ల వెంట నరికిన చెట్ల కొమ్మలు.. పారవేసేందుకు దారి లేక అధికా రులు తలలు పట్టుకుంటున్నారు. చెత్తను వాహనంలో మంగళగిరికి తరలిస్తున్న అధికారులకు.. మట్టి కుప్పలు పారవేసేందుకు స్థలం లేక, ఈ సమస్యను ఎలా అధిగమించాలో తెలియక మదనపడుతున్నారు. జనం చెత్త కుప్పలు తీయడం లేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే ఆరోజు ఉన్నతాధికారుల నుంచి చివాట్లు తినలేక గ్రామస్థాయి అధికారులు మదనపడుతున్నారు. ఎక్కడ చూసినా చెత్తా కుప్పలు, కనిపిస్తు న్నాయి. చెట్ల కొమ్మలు వాటిని తగలబెడతే కొంతమంది ఊరుకో వడం లేదు. పొగ కాలుష్యం అంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. మురుగు కాల్వల్లో నీరు పారడం లేదు. దుర్గంధం వెదజల్లడంతో పాటుదోమలు ఉదతి చెందడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పారిశుద్ధం అధ్వాన్నంగా మారిందని ప్రజలు వాపో తున్నారు. దళితవాడ, బిసి కాలనీ, చెంచులకాలనీ, ఏరియాల్లోని డ్రైనేజీలు చెత్తతో నిండిపోయాయి. మురుగు నీరంతా రోడ్డుపైకి వస్తుందని జనాలు చెబుతున్నారు. ఇళ్ల లో వాడిన నీరంతా కాల్వలోకి వచ్చి పారకుండా నిలిచిపోతుంది. రోజుల తరబడి నిల్వ ఉండటంతో నీరంతా రంగుమాని దుర్వాసన వస్తుందని చెప్పారు. 25 వేల జనాభా ఉన్న పంచాయతీలో వేస్ట్ పారవేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

• రోడ్డుపైనే మట్టి కుప్పలు

మట్టి కుప్పలు ఎక్కడ వేయాలో తెలియడం లేదు : అధికారులు,

పంచాయతీలో మట్టి కుప్పలు ఎక్కడ వేయాలో తెలియడం లేదు. చెత్త పారేస్తే కాలువలోకి వెళ్తుంది. మురుగు పారడం లేదు. ఒట్టి కుప్పలు తరలించడానికి మార్గం లేదు. ప్రభుత్వం గొల్లనపల్లిలో 5 ఎకరాలు కేటాయిస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మా బాధలు ఎవరికి పట్టడం లేదు.

డ్రైన్లలో కూడిక తీయడం లేదు : జ్యోతి

డ్రైనేజీ సమస్యతో జనాలు ఇబ్బందులు పడుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. మురుగు కాల్వలు శుభ్రం చేయడం సమస్యగా మారింది. స్థలం లేకపోవడమే కారణం అని చెప్తున్నారు. ఎమ్మెల్యే ఈ విష యంలో జోక్యం చేసుకొని సమస్య పరిష్కారానికి ప్రభుత్వ భూమిని చూపించేలా అధికారులతో మాట్లాడాలి.

కెయులో ప్రాంగణ ఎంపికలు

• 251 మందికి ఉద్యోగాలు

ప్రజాశకి- మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 251 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ విభాగం, నెక్స్ట్ హబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యం తో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 270 మంది విద్యార్థులు హాజరయ్యారు. టాటా గ్రూప్ కి చెందిన ట్రెంట్ లిమిటెడ్, ఫిన్సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్, కామెట్ స్టాఫింగ్, హెచ్ 1 హెచ్ ఆర్, మెడ్ ప్లస్, టాలెంట్ ప్రో కంపెనీ ల ప్రతిని ధులు పాల్గొని ఎంపికలు నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం డైరెక్టర్ ఆచార్య వై కే సుందర కష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ కిషోర్, డా అలీ మీర్జా, నెక్స్ట్ హబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఈఓ సాయికష్ణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని రుద్రపాక గ్రామంలో పిన్నమనేని వీరయ్య చౌదరి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2005-06 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యను బోధించిన నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు కలుసుకొని తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు సన్మానించడంతోపాటు పాఠశాల అభివద్ధికి కషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రం ఆధునీకరణ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపం అభివృద్ధి నిధులతో మొవ్వ అగ్ని మాపక కేంద్రంకు రంగులతో తీర్చిదిద్దారు. కళ్యాణ మండపం ద్వారా అందించిన 1.05 లక్షల నిధులతో ఫైర్ స్టేషన్‌ను స్వల్ప రిపేర్లు నిర్వహించి రంగులతో సుందరీకరణ చేశారు. ఈ సందర్భంగా మొవ్వ గ్రామంలోని వేణుగోపాల కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు తాతినేని శరత్ కుమార్ మాట్లాడుతూ అగ్నిమాపక కేంద్రానికి రంగులు వేయడానికి మెయింటైన్ ఖర్చుల కింద కళ్యాణ మండపం అభివద్ధి నిధులతో 1,05 లక్షల రూపాయలుతో రంగులు వేయించినట్లు చెప్పారు. అగ్నిమాపక అధికారి కొణతం శ్రీనివాసరావు, మండవ గోపి, నర్రా నారాయణరావు అధికారులతో పరిశీలించారు.

రేపు గుడివాడ ఐటిఐ కాలేజీలో అప్రెంటిస్ మేళా

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 12వ తేదీన గుడివాడ కెబిఆర్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ / కన్వీనర్ ఎల్. గౌరీమణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాకు ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థులను అప్రెంటిస్‌గా చేర్చుకుంటామన్నారు. కాబట్టి ఐటిఐ పాస్ అయ్యి అప్రెంటిస్ పూర్తి కాని అన్ని ట్రేడుల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికట్స్‌తో హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అభ్యర్థులు హెచ్‌టిపిపిఎస్:// డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అప్రెంటిస్‌షిప్ ఇండియా. జివోవి.ఇన్/మేళా- రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకోవచ్చని అన్నారు. సందేహాలను నివృత్తి కోసం 08674-295953ను సంప్రదించవచ్చునని తెలిపారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో భద్రతా చర్యలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఎయిర్పోర్ట్ లో భద్రత ఆ చర్యలు కట్టు దిట్టం చేశారు. శనివారం ప్రతి వాహనం క్షుణ్ణంగా పరిశీలించి ఎయిర్ పోర్ట్ భద్రతా సిబ్బంది లోప లకి అనుమతిస్తున్నారు. పాకిస్థాన్‌కు ఇండియా మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ప్రత్యేక తనిఖీలు చేస్తున్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-గన్నవరం : చట్టాలనే లేకుండా చేసేందుకు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తెచ్చిందని ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. పోలినాయుడు అన్నారు. శనివారం గన్నవరం పంచాయతీ కార్యాల యంలో సీఐటీయూ గన్నవరం మండల అధ్యక్షుడు బెజవాడ తాతబ్బాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడిచినా పంచాయితీ కార్మికులకు ఏ చట్టాలు అమలు చెయ్యకుండా ఇన్నాళ్ళూ పాలకులు దగా చేస్తున్నారని మండి పడ్డారు. దేశంలో కొద్దిపాటి ఉద్యోగులు, కార్మికులకు చట్టాలు అమలౌతున్న కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, ప్రమాదబీమా, పెన్షన్ వంటి చట్టాలను కార్మికులకు కూడా అమలు చెయ్యమని ప్రభుత్వాలను కోరుతున్నామని తెలిపారు. పోరాడి సాధించుకున్న 551, 132,142, 680 జిఓలను అటకెక్కించారని చెప్పారు. కార్మికవర్గం పోరాడిన ఫలితంగా 2008 లో వామపక్షపార్టీల మద్దతుతో నడిచిన యుపిఎ ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రతాచట్టం -2008 చేసిందన్నారు. కాని ఈ చట్టం అమలుకు అవసరమైన నిధులను మాత్రం ప్రభుత్వాలు కేటాయించడం లేదని తెలిపారు. 20న జరిగే సమ్మెలో కార్మికులంతా పాల్గొవా లన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గణేష్, దానియేలు, నాగమణి నాగరాజు, లక్ష్మి కోటేశ్వరరావు పాల్గొన్నారు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-అవనిగగడ్డ : అవనిగడ్డలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చైల్డ్ హుడ్ సేవా సంస్థ సభ్యుడు మాదివాడ రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురై విజయవాడ వైద్యశాలలో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి గ్రూప్ సభ్యులు రమేష్ కు రూ 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆ గ్రూపు అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం రమేష్ నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు తాము అండగా ఉన్నామని భరోసా కల్పించి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సెక్రటరీ దీవి లీలా కష్ణ, ట్రెజరర్ కుందేటి రత్నాకర్‌రావు, కమ్మిలి ప్రసాద్, బండే శ్రీనివాసరావు, మోపిదేవి శ్రీనివాసరావు పాల్గొన్నారు

సాయం అందిస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికి చర్యలు

• 'డయల్ యువర్ ఎస్పి'లో గంగాధరరావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం పోలీస్ శాఖ ప్రథమ బాధ్యత అని, 'డయల్ యువర్ ఎస్పీ' ద్వారా ప్రజలకు నేరుగా న్యాయం కల్పించడమే మా లక్ష్యమని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ శనివారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమనికి జిల్లా నలు మూలల నుండి ప్రజలు ఫోన్ ద్వారా తమ ఫిర్యాదులను తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి, చట్ట పరిధిలో పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది తమ వ్యక్తిగత సమస్యలు, భూ వివాదాలు, కుటుంబ కలహాలు, సివిల్ వివాదాలు ఇతర రకాలైన అంశాలపై ఫిర్యాదులు చేశారు. వాటిపై సంబంధిత అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, అన్ని ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేసే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సమాజ పరంగా, కుటుంబ పరంగా, ఇతర రకాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని పోలీసువారి సేవలను పొందవచ్చని భరోసా ఇచ్చారు.

తిరునాళ్లకు ఆలయం ముస్తాబు

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని లింగాలపాడులో ఉన్న లక్ష్మీ పేరంటాల అమ్మవారి దేవాలయం తిరణాల మహోత్సవాలకు ముస్తాబయింది. ఆదివారం 11వ తేదీ నుండి ఐదు రోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఎఒ నారాయణ నరసింహమూర్తి, ఆలయ వంశపార్యం పర్య ధర్మకర్త చిరుమామిళ్ల వెంకటలక్ష్మి సాయిబాబు తెలిపారు. 11వ తేదీ ఆదివారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో మొదలై 15వ తేదీ గురువారం అమ్మవారికి దీవెన బండారు కార్యక్రమాలతో ఉత్సవాలు ముగియనున్నట్లు తెలిపారు. సోమవారం నుండి మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు, జరుగుతాయని తెలిపారు. అమ్మవారి తిరణాల మహోత్సవంలో పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 7 నుండి 14 వరకు వైభవంగా జరుగుతున్న శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శుక్రవారం రాత్రి గం. 8.00 లకు శ్రీ స్వామి వారికి శేష వాహన సేవ నిర్వహించారు. వైశాఖ శుద్ధ త్రయోదశి నాల్గో రోజు శనివారం రాత్రి స్వామికి హనుమంత సేవ నిర్వహించారు. దేవస్థానమునకు విచ్చేసిన యాత్రికులందరికి ఈ నెల 9, 10 రెండు రోజులు గుంటూరు జిల్లా ఉల్లిందన వాస్తవ్యులచే ఏర్పాటు చేయబడిన అన్నదానాల్లో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - తిరువూరు :

తిరువూరు లయన్స్ క్లబ్ నూతన కార్యావర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక క్లబ్ కార్యాలయంలో శనివారం జరిగిన లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశంలో అధ్యక్షులుగా పసుమర్తి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా చలమాల శంకరరావు, కోశాధికారిగా నూతక్కి రాఘవరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నేతలు కంచర్ల ముత్యప్రసాద్, సంకురాత్రి జనార్దన్‌రావు, కొమ్మినేని రాజేష్ ఖన్నా, గంజా కృష్ణ మోహన్, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, నాగు బండి రాజేశ్వరరావు, సంకా రాంబాబు, చింతల వెంకటరెడ్డి, నాళ్లా సాయిప్రసాద్, గుండా రంగారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు పిపిగా సత్యనారాయణ

ప్రజాశక్తి - నందిగామ :

టిడిపి న్యాయవిభాగ రాష్ట్ర కార్యదర్శి కాట్రా సత్యనారాయణ నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. సత్యనారాయణ నియామకం పట్ల నందిగామ మండల ఏటిపట్టు గ్రామాల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం కాట్రా సత్యనారాయణ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,కెడిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం‌ను కాట్రా సత్యనారాయణ కలిశారు. సత్యనారాయణకు నాయకులు శాలువాతో సత్కరించి అభినందించారు. సత్యనారాయణకు జిల్లా దిశా కమిటీ సభ్యురాలు మన్నే కళావతి, ఏటిపట్టు గ్రామాల నాయకులు

తోట నాగమల్లేశ్వరరావు, చెరుకూరు హైమారావు, వీరాస్వామి పలువురు నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

సైనికుడు మురళీ నాయక్‌కు నివాళి

ప్రజాశక్తి - విజయవాడ :

దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ చిత్రపటానికి కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమ గారు పూలమాల వేసి నివాళులర్పించి శాంతియుత ర్యాలీ ప్రారంభించారు. కొవ్వొత్తుల ర్యాలీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, భాగ్యలక్ష్మి, రుక్మిణి, ఎస్.కె.ఫర్వీన్, సుల్తానా, భవానీ, దుర్గా, తదితరులు పాల్గొన్నారు. వీర సైనికులకు జర్నలిస్టు సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన గౌరవ మురళీ నాయక్, మహారాష్ట్రకు చెందిన గౌరవ సచిన్ యాదవ్ రావు, భారత అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రాజకుమార్‌కు విజయవాడ ప్రెస్ క్లబ్ అందరిదీ సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకుల సంఘం అధ్యక్షులు కె.ప్రసాద్ బాబు అధ్యక్షతన ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నగర అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి "అంతరాత్మ" శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగోతి శ్రీనివాసరావు, టి బాలాజీ, పి వెంకట్, చారి నగర నాయకులు ఆర్ కోటేశ్వరరావు, సి పవేంద్ర, బి బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు సైనికులు మురళి నాయక్‌కు కూటమి నాయకులు నివాళులర్పించారు. సైనికులు మురళీ నాయక్ చిత్ర పఠానికి ప్రభుత్వ విప్, నందిగామ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య శనివారం నందిగామలో నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ సేవలను ఎంఎల్ఎ కొనియాడారు. చిత్రపటానికి కూటమి నేతలతో కలిసి ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వీరంకి వీరస్వామి, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ నాయకులు మనబోతుల శ్రీరామ కాసర్ల లక్ష్మీనారాయణ, బుజ్జిబాబు, తొర్లికొండ సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : సైనికుడు మురళి నాయక్ చిత్రపటానికి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ

నివాళులర్పిస్తున్న జర్నలిస్టు సంఘాల నాయకులు

విజయవాడలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నందిగామలో ....

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, డి సి చైర్మన్ ఏలూరి గోపాలరావు, డి సి వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, వార్డు కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, హరి నరసింహారావు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 57 డివిజన్ కేర్ అండ్ షేర్ స్కూల్లో డివిజన్ టిడిపి ఆధ్వర్యంలో మహిళలకు సామూహిక సీమంతాలు ఏర్పాటు చేసి మహిళలకు చీర పసుపు కుంకుమ అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని టిడిపి తరపున అక్క చెల్లెమ్మలకు పసుపు కుంకుమలు అందజేసి ఘనంగా సీమంతం చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ మా అక్క చెల్లెమ్మలు తొలిసారి గర్భవతులైన జాగ్రత్తగా అంగన్వాడీ టీచర్లు చెప్పిన ఆశా వర్కర్లు చెప్పిన సూచనలు సలహాలు పాటించాలని అన్నారు. గర్భిణులకు అవసరమైన పాలు, ప్రొటీన్ ఫుడ్, ప్రసవానంతరం పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. నవజాత శిశువుల ఆరోగ్యం కోసం 11 వస్తువులతో కూడిన బేబీ కిట్, బేబీ కిట్‌లో దోమతెర, పరుపు, వాటర్‌ప్రూఫ్ బెడ్‌షీట్, డ్రెస్,

వాషబుల్ నేప్కిన్స్, టవల్, పౌడర్, షాంపూ, ఆయిల్, సోప్, రాటిల్ టాయ్, తల్లులకు బేబీ కిట్లు అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జి ఎరుబోతు రమణరావు, ప్రధాన కార్యదర్శి కిల్లాని సతీష్, బోని నాని తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ తాతయ్యను కలిసిన పిపి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కార్యాలయంలో శనివారం నందిగామ సీనియర్ న్యాయవాది, టిడిపి న్యాయ విభాగ రాష్ట్ర కార్యదర్శి కాట్రా సత్యనారాయణ నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సందర్భంగా ఎపిపిఎసి సభ్యులు, స్థానిక ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు కూటమి నేతలతో కలిసి కాట్రా సత్యనారాయణకు ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ప్రభాకర్‌రావు, దిశా కమిటీ సభ్యురాలు మన్నే కళావతి, జూనియర్ న్యాయవాదులు కొనకంచి శ్రీనివాసరావు, దివ్య, వెంకట రత్నం, జక్కులూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

శామ్‌సంగ్ ఉపకరణాలపై భారీ తగ్గింపులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :

శామ్‌సంగ్ అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, అని వేసవి సందర్భంగా ప్రత్యేక తగ్గింపులు అందిస్తున్నామని సంస్థ మార్కెటింగ్ హెడ్ కె.సుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిని మరింత వేడెక్కిస్తూ తన బ్లాక్‌బస్టర్ సేల్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్'ను మళ్లీ తెస్తోందని తెలిపారు. మే 10 నుంచి ప్రారంభమయ్యే ఈ ఆసక్తికరమైన షాపింగ్ ఉత్సవం, శామ్‌సంగ్ అత్యాధునిక ఉత్పత్తులపై అద్భుతమైన, పరిమిత కాలం కోసం అందించే ప్రత్యేక ఆఫర్లను తీసుకురానుందని తెలిపారు. ఈ ఆఫర్లు ప్రత్యేకంగా సాంసంగ్ డాట్ కామ్, శామ్‌సంగ్ షాప్ యాప్, శామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్లలో లభిస్తాయని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

మండలంలోని చిల్లకల్లులో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయప్రద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శంకర్ నేత్ర చికిత్సాలయం వారి సహకారంతో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, రావూరి విశ్వనాథం, తాళ్లూరి వెంకటేశ్వర రావు, కారుపాటి డేవిడ్, రావూరి శ్రీను, మల్లెబోయిన జ్వాలా, దోగుపర్తి నాగభూషణం, పసుమర్తి మహేష్, నాయిని రజని, శివ పాల్గొన్నారు.

గుడివాడలో..

కంకిపాడులో...


గుడ్లవల్లేరులో...

అంగన్‌వాడీ కేంద్రాల్లో మదర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలంలోని 67 అంగన్వాడి కేంద్రాలలో శనివారం మదర్స్ డే వేడుకలు నిర్వహించారు. మొవ్వ, నిడుమోలు, కూచిపూడి సెక్టార్ సూపర్వైజర్స్ ఏనుగు పుణ్యవతి, అబ్దుల్ సలీమున్నీసా, ఏఎస్ కళ్యాణిల ఆధ్వర్యంలో ఆయా అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు పాదాభివందనం చేయించారు. ఈ సందర్భంగా తల్లులు వారిని ఆశీర్వదించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని పెంజెంద్ర అంగన్వాడి సెంటర్లో మదర్స్ డే వేడుకలను ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈ వాణి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను, తల్లి హక్కుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ పిల్లలు వారి తల్లులకు వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** అలాగే పెనమలూరు మండలం పరిధిలోని గోసాల, గంగూరు, వణుకూరు అంగన్వాడి కేంద్రాలలో మదర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ప్రీస్కూల్ తల్లులను పిలిచి తల్లులకు కాళ్ళు కడిగించారు. మాజీ వార్డు మెంబర్ పి నాంచారమ్మ, తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు, బీ కాలేశ్వరిదేవి, వి జ్యోతి, అనిత, పాల్గొన్నారు.

అలాగే తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు మురళి నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో తల్లుల కాళ్ళ పిల్లలు కడిగారు. సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని తోట్లవల్లూరు, దేవరపల్లి అంగన్వాడీ కేంద్రాలలో శనివారం ఫ్రీ మదర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిల్లల తల్లులు హాజరయ్యి తమ పిల్లలను ఆశీర్వదించారు.సూపర్వైజర్ సుజాత, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీ తిరుపతమ్మ, రత్న, ఎం ఎస్ కె శిరీష, ఏఎన్ఎం కమలాక్షి హాజరయ్యారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ రూరల్ మండలం లోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నసీరున్నీసా మాట్లాడుతూ తల్లి అనేది ఒక కుటుంబం మూల స్థంభమని సమాజానికి ముఖ్యమైన భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మృణాళిని, రాధిక, రాజామణి, సువర్చల, రంగమ్మ, సిహెచ్ ఎన్ జ్యోతి, సుభాషిణి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో కమిషనర్

ప్రజాశక్తి మోపిదేవి : మోపిదేవి గ్రామంలో కొలువుతీరిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సోషల్ వెల్ఫేర్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు కమిషనర్ దంపతులచే నాగపుట్టలో పాలు పోసిన అనంతరం స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధు సూదన్ రావు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : అక్షర యూత్ వెల్ఫేర్ సొసైటీ, గాడ్ హెల్ప్స్ సొసైటీ ఆధ్వర్యంలో కంకిపాడు గ్రామపంచాయతీలోని వద్దులకు బియ్యం, కూరగాయలను శనివారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు, న్యాయవాది కే. శివయ్య, సత్యనారాయణ రాజు, మాజీ సర్పంచ్ టీ.వజ్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 11వ వార్డ్ వలివర్తిపాడు రోడ్డులో టిడిపి నాయకులు సయ్యద్ జబీన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొని చికిత్సలు చేయించుకున్నారు. టిడిపి నాయకుడు సయ్యద్ హన్ను స్వగహంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో లయన్స్ మల్టీ సర్వీస్ సెంటర్ నిపుణులు కంప్యూటర్ సహకారంతో నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. టిడిపి నాయకులు సయ్యద్ హన్ను, షేక్ కరీముల్లా, పట్టపు చిన్నా, రబ్బానీ, కరిముల్ల పాల్గొన్నారు.

158వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు శనివారం నాటికి 158 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో టి.దుర్గా భవాని, ఏ విజయశ్రీ, ఎం శివకుమారి, ఎస్.కె ఇమాంబి, ఈ సారమ్మ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, డి.నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.పిచ్చయ్య, ఎం.గురవయ్య, వై.సాంబయ్య, డి.మాణిక్యరావు, తుపాకుల నాగేశ్వరరావు, కె.అగ్గయ్య, వి.లక్ష్మి, డి.రమణ, బి.సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు 3కె రన్, శారీ వాక్

ప్రజాశక్తి - మంగళగిరి : అంతర్జాతీయ మాతఅదినోత్సవం సందర్భంగా మంగళగిరి నేతన్నల కోసం మే 11 తేదీన సాయంత్రం 6 గంటల నుంచి స్థానిక ఎన్ఆర్ఐ హాస్పిటల్ నుంచి గౌతమబుద్ధా రోడ్డులోని బస్టాండ్ సెంటర్ వరకు త్రీ కే రన్, శారీ వాక్ వీ-వైబ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు శనివారం తెలిపారు. 3కె రన్, శారీ వాక్ కార్యక్రమంతో పాటు మంగళగిరి నేతన్న చేతులమీదుగా తయారైన వస్త్రాలతో 'మహిళల ఫ్యాషన్ షో', ప్రీతి ఆధ్వర్యంలో డీజే ఉంటుంది. వివరాల కోసం సెల్ నంబర్లు 79976 03025, 90300 03025, 97051 34520 లలో సంప్రదించవచ్చు. ఈ కార్యక్ర మాలకు ఆస్టర్ రమేష్ హాస్పటల్స్, వేగ జ్యూయలర్స్, అహంప్రాణ ఫౌండేషన్, గ్రాండ్ విజయవాడ బైజీఆర్టీ, జేడీ ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్, ఇండియా ఇన్సూర్, ఫైకేర్ సర్వీసెస్ సంస్థలు స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నట్లుగా తెలిపారు.

సార్వత్రిక సమ్మె కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : నెల 20వ తారీఖున జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా కానూరు కొత్త ఆటోనగర్‌లో కంపెనీ యాజమాన్యంకు సిఐటియు యూనియన్ తరపున సమ్మె కరపత్రాలు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా సిఐటియు యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు పాల్గొని యాజమాన్యం, కార్మికులతో మాట్లాడి సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, ఆర్టిసి సంఘం సిఐటియు నాయకులు రాజేశ్వరరావు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు వెంకటరెడ్డి, సిహెచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సమ్మె కరపత్రం అందిస్తున్న మాదాల వెంకటేశ్వరరావు

పిఎం సూర్యఘర్‌పై అవగాహన

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కాసరనేనివారి పాలెం గ్రామంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి మురళీ కిషోర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, కంకిపాడు మండల జిల్లా పరిషత్ సభ్యులు బాకీ కోటేశ్వరరావు, తాసిల్దార్ భవనారాయణ, ఎంపీడీవో బసవయ్య, ఎలక్ట్రికల్ ఇంజనీర్ అశోక్ కుమార్, సర్పంచ్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విచారించకుండా వర్కర్లను సస్పెండ్ చేయడం అన్యాయం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి వి.నాగేశ్వరావు, యాజమాన్యం వర్కర్ల అన్యాయంగా ఏకపక్షంగా సస్పెండ్ చేయటాన్ని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఖండించారు. శనివారం మంగళగిరి పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళగిరి డిపో జనరల్ బాడీ అత్యాసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.వి కృష్ణారావు, మంగళగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు చిన్ని సత్యనారాయణలు మాట్లాడుతూ మంగళగిరి డిపో కార్యదర్శి వి.నాగేశ్వరావు యాజమాన్యం ఏకపక్షంగా సస్పెండ్ చేయడం అన్యాయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి విచారణ లేకుండా జరిగిన పరిస్థితులపై నిజనిర్ధారణలు లేకుండా సస్పెండ్ చేయడం దారుణమని వారు అన్నారు. కండక్టర్ ఉద్యోగం చేయవలసిన వ్యక్తి కంట్రోలర్ కాని కంట్రోలర్‌గా వర్కర్లను ఇబ్బందికర పెడుతూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. అంతేకాకుండా కార్యదర్శిని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తో సంప్రదింపులు లేకుండా యాజమాన్యం సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించడం జరిగిందని, నిరసన కార్యక్రమాలు చేయాలని వారు అన్నారు అందులో భాగంగా సోమవారం ఎర్ర బ్యాడ్జీలతోటి నిరసన ప్రదర్శన జరుగుతుందని అలాగే తదుపరి రెండు రోజులు యాజమాన్యానికి మెమోరాండం ఇచ్చి చర్చించాలని చెప్పి నిర్ణయించడం జరుగుతుందని వారు అన్నారు.ఏపీ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, రీజనల్ అధ్యక్షులు కరీముల్లా, రీజనల్ కార్యదర్శి విజయ్ కుమార్, రీజనల్ కార్యనిర్వాహక కార్యదర్శి డి.వి.స్వామి, గుంటూరు జిల్లా మెకానిక్ సెక్షన్ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, రీజనల్ కోశాధికారి ఎస్.కె. కాసిం, రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి కె.వీరయ్య, మంగళగిరి డిపో అధ్యక్ష కార్యదర్శులు సాంబశివరావు, వి.ఎన్.రావు, నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు


జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ దంపతులు

ఘనంగా పోలాశమ్మ అమ్మవారి జాతర

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న పోలాశమ్మ అమ్మవారి వార్షిక జాతర ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈ జాతరను అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు యువ నాయకులు మండలి వెంకట్ రామ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ముందుగా ఆలయ అర్చకులు దీవి పార్థసారదాచార్యులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ నిర్వాహకులు మండలి వెంకటేశ్వరరావు కో కన్వీనర్ మండలి శేషు ఘనంగా సత్కరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

బుద్ధ పూర్ణిమ వేడుకలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక బంట్లుమిల్లి రోడ్డులో సోమవారం బుద్ధ పూర్ణిమ సందర్భంగా బైపాస్ రోడ్‌లోని బౌద్ధ స్తూపం నందు బుద్ధ పూర్ణిమ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదిమాంధ్ర జిల్లా సంఘం అధ్యక్షుడు పొంగులేటి జయరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుద్ధ పూర్ణిమ రోజు స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి బౌద్ధ స్తూపం దగ్గర జ్ఞానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల రాజకీయ నాయకులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, యూనియన్లు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో మానవతా సంస్థ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, దారం కరుణాకర్, గుత్త చంటి, రాజ కుమారి తదితరులు పాల్గొన్నారు.

విలేకర్లుతో మాట్లాడుతున్న దృశ్యం

తక్షణ సాయం మాటల్లోనే !

ఈదురుగాలులు, అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు ఆచరణకు నోచుకోలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులకు నష్టపోయిన రైతుల ఖాతాల్లో ఈనెల 6వ తేదీలోపు సాయం జమ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అయితే ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో పరిహారం జమ కాలేదు. దీంతో ప్రభుత్వ సాయం కోసం బాధిత రైతులకు ఎదురుచూపులు చూడడం తప్పడం లేదు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆదివారం సంభవించిన గాలివాన బీభత్సవానికి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అరటి, మామిడి, కూరగాయ తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆకస్మికంగా కురిసిన వర్షంతోపాటు భారీగా వీచిన ఈదురు గాలులకు పట్టాలు ఎగిరిపోవడంతో కల్లాల్లో ఉన్న ధాన్యం, మొక్కజొన్న తడిసిపోయాయి. వీటిని కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమించినా ఫలితం లేకుండా పోయింది. గన్నవరంలోని గొల్లనపల్లి, చిక్కవరం, వీరపనేనిగూడెం, పురుషోత్తపట్నం, సూరంపల్లి గ్రామాల్లో మామిడి కాయలు రాలిపోయాయి. కంకిపాడు, ఉయ్యూరుల్లో అరటి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. నందిగామ, కంచికచర్ల ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి తడవకుండా రైతులు హడావుడిగా పట్టాలు కప్పారు. మైలవరం మండలం చంద్రగూడెం, పుల్లూరు తదితర ప్రాంతాల్లో ఆరబోసిన ధాన్యం రాశులు తడిచాయి. కోతకొచ్చిన మామిడికాయలు నేలరాలాయి. ఇబ్రహీంపట్నం జూపూడి నుండి కోటికలపూడి గ్రామాల మధ్యలో ఆరబెట్టిన మొక్కజొన్న తడిసింది. కూరగాయ తోటలు, అరటి తోటలు

7 వీక్షణం

దెబ్బతిన్నాయి. మరోవైపు కృష్ణాజిల్లా ఘంటసాల మండలం శ్రీకాకుళం- గాజుల్లంక మధ్య పడిన పిడుగుపాటుకు మొవ్వ మండలం కోసూరు గ్రామానికి చెందిన మాతంగి సుప్రదీప్ దుర్మరణం పాలయ్యాడు. భారీ వృక్షాలు, పలు హోర్డింగ్‌లు నేలకొరిగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ స్తంభాలు, వైర్లు దెబ్బతిని సరఫరాకు అంతరాయం కలిగింది. విజయవాడ నగరంలో 14.78 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవడంతో జనజీవనం స్తంభించింది. చెల్లు విరిగిపడ్డాయి. హోర్డింగులు రోడ్లపై కుప్పకూలాయి. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. ముందుజాగ్రత్త చర్యగా ఇంద్రకీలాద్రిపై రాకపోకలు నిలిపివేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో నీట్ పరీక్షకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడ్డారు. ఈ వర్షాలు, ఈదురుగాలల కారణంగా ముఖ్యంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటల సాగుకు పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. ఒక్కో రైతు ఎకరానికి లక్ష రూపాయలకుపైగా నష్టపోయాడు. ప్రభుత్వం తక్షణ సాయం అందిస్తామని ప్రకటించడంతో ఒకింత ఊరట చెందారు. కానీ ఫలితం లేకుండా పోయింది. ఈదురుగాలులకు కృష్ణాజిల్లాలో 135 మంది రైతులు నష్టపోయారు. బాపులపాడు, ఉంగుటూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, పామర్రు, కంకిపాడు, పెనమలూరు తదితర మండలాల్లో 55.15 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. ఈ మేరకు ఉద్యానశాఖ ప్రభుత్వానికి తుది నివేదిక అందించింది. అత్యధికంగా అరటి తోటలు 42.2 హెక్టార్లలో, కూరగాయలు 7 హెక్టార్లలో, తమలపాకు 5.5 హెక్టార్లలో, బొప్పాయి 0.4 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. అరటి, బొప్పాయి, తమలపాకు తదితర తోటలకు హెక్టారుకు రూ.35 వేల చొప్పున మొత్తం 55.1 హెక్టార్లకు రూ.1.09 కోట్ల వరకు 135 మంది రైతులకు అందాల్సి ఉంది. కానీ ఎవరికీ ఇంత వరకు సాయం అందలేదు. పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ మేరకు బాధిత రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- డి.ఎస్.ఆర్.వి.ప్రసాద్

కేన్సర్ రహిత సమాజానికి సిటిజెన్ ఫోర్స్ క్లబ్

టెలికాం రంగ నిపుణులు ప్రొఫెసర్ ఎన్‌కె గోయల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కేన్సర్ వ్యాధిపై పోరాటం మరో ముందడుగు పడింది. ఎంతో మందిని కబళిస్తున్న కేన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, సమగ్ర చికిత్సలను ప్రజలందరికీ చేరువ చేయడం కోసం సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్ అనే స్వచ్ఛంద సేవా సంస్థకు అంకురార్పణ చేసినట్లు టెలికాం రంగ దిగ్గజం ప్రొఫెసర్ ఎన్.కె. గోయల్ తెలిపారు. నగరంలోని హోటల్ ఫార్చ్యూన్ మురళీ పార్క్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టెలికాం రంగ దిగ్గజం, సిఎంఎఐ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎన్.కె.గోయల్ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఆరోగ్య భారత ఆవిష్కరణలో స్వచ్ఛంద సంస్థలు కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. కేన్సర్ వ్యాధిని జయించేందుకు సిటిజెన్ ఫోర్స్ చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతునిస్తామని తెలిపారు. సిటిజెన్ ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ పిన్నంశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ సిటిజెన్ ఫోర్స్ వేదిక ద్వారా క్యాన్సర్ రోగులకు సామూహిక సహకారం అందుతుందని, మెరుగైన వైద్యంతో పాటు ఆర్థిక చేయూత లభిస్తుందని వివరించారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. సుబ్బారావు, ఇండియన్ రేడియోలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ జి.వి.మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ కేన్సర్ రోగులకు బాసటగా నిలిచేందుకు ఆవిర్భవించిన సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్ కేన్సర్ వ్యాధిపై పోరాటంలో నూతన శకాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు. ప్రముఖ సినీ నటి, సమాజ సేవకురాలు చంద్రానీ దాస్ మాట్లాడుతూ, సిటిజెన్ ఫోర్స్ కేన్సర్ క్లబ్ స్వచ్ఛంద సేవల్లో భాగస్వామి కావడం గొప్ప అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు.

గంజాయి విక్రేతకు జైలు

ప్రజాశక్తి - విజయవాడ :
జిల్లాలో విద్యా సంస్థల వద్ద గంజాయి విక్రయిస్తున్న తుమ్మల మనోజ్ ఏమన (28)పై పిఐటి ఎన్‌డిపిఎస్ యాక్ట్ -1988 అమలు చేసేందుకు గత నెల 23న ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రభుత్వానికి పంపినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం వారు ఈ నెల 9న యాక్ట్ -1988 అమలు చేస్తూ ఆదేశాలిచ్చారు. సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగేశ్వర రావు పంతులు రోడ్డు ఏరియాకు చెందిన మనోజ్‌పై 2011లో తొలిసారిగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసు నమోదైంది. అప్పటి నుంచి వరుసగా గంజాయి విక్రయిస్తూ పలుమార్లు పోలీసులకు దొరికిపోయాడు. ఈ విధంగా వన్ టౌన్, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట, భవానీపురం, కష్ణలంక, పటమట, సత్యనారాయణపురం, మాచవరం, పట్టాభిపురం, నూజివీడు టౌన్, విశాఖపట్నం మొదలగు పోలీసు స్టేషన్ల పరిదిలో మొత్తం 28 సార్లు అక్రమంగా గంజాయి అమ్ముతూ పట్టుబడి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడా తన నేర ప్రవృత్తిని మార్చుకోలేదు. దీంతో యాక్ట్ అమలు చేస్తూ ప్రభుత్వం వారు ఆదేశాలిచ్చారు. శనివారం ఇన్‌చార్జ్ పోలీసు కమిషనర్ సర్వశ్రేష్ఠ త్రిపాటి ఉత్తర్వుల మేరకు పశ్చిమ ఎ.డి.సి.పి. జి.రామకృష్ణ పర్యవేక్షణలో నార్త్ ఎ.సి.పి. స్రవంతి రాయ్ ఆధ్వర్యంలో సత్యనారాయణ పురం ఇన్‌స్పెక్టర్ ఎస్.వి.వి.లక్ష్మి నారాయణ వారి సిబ్బందితో కలిసి అదుపులోనికి తీసుకుని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

నగరాభివృద్ధికి కృషి : ఎంఎల్‌ఏ గద్దె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరాన్ని సమగ్రాభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తూర్పు నియోజకవర్గ ఎంఎల్ఎ గద్దె రామమోహన్ చెప్పారు. నగరంలోని ప్రజలు తెలిపిన ప్రతి సమస్యకు తమ ప్రభుత్వం పరిష్కారం చూపుతుందన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్ బెత్లహామ్‌నగర్ అజయ్ ట్యూషన్ పాయింట్ ఏరియాలో, 3వ డివిజన్ గుణదల పంచాయితీ ఆఫీస్ ఏరియాలో ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెల్సుకున్నారు. అనంతరం 2, 3 డివిజన్లల్లో సుమారు రూ.70 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ గద్దె రామమోహన్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలోని సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నామన్నారు. చిన్న పాటి సమస్యలు అయినా అధిక ప్రాధాన్యత ఇచ్చి నాణ్యతతో పూర్తి చేస్తున్నామని చెప్పారు. ప్రజలు చెల్లించిన పన్నులతోనే అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నగరంలోని మేజర్ డ్రైయినేజీలను సరిచేసి వర్షం కురిసిన సమయంలో అర్ధగంట వ్యవధిలో వర్షం నీరు భూమిలో ఇంకిపోయేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారని చెప్పారు. విజయవాడ నగరాభివద్ధికి ఏ ప్రాంతంలో ఏం నిర్మించాలనే విషయాలతో ప్రత్యేకంగా డీపీఆర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో మద్రాసులోని ఐఐటీ నిపుణులతో సిద్ధం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు తాడి బాబూరావు, దాసరి గ్రాబియేల్, గద్దె రమేష్, పర్వతనేని రత్నశ్రీ, రాజనాల సురేష్, నాగుల్‌మీరా, కార్పొరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేసిన ఎంఎల్ఏ గద్దె

క్యాపిటల్‌లో 3డి 4కెతో లాపరోస్కోపి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : పోరంకిలోని క్యాపిటల్ హాస్పిటల్‌లో రాష్ట్రంలోనే మొదటిసారిగా 3డి 4కె ద్వారా లోపరో స్కోపి ద్వారా అధునాతన శాస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ జి.ఐ.అండ్ బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వి.సురేష్ కుమార్ తెలిపారు. పోరంకిలోని హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3డి 4కె విధానంతో మన కంటికి దగ్గర పోలికలు, నిజమైన రంగులను అద్భుతమైన వివరణాత్మక చిత్రాలను అందిస్తుందన్నారు. అందువల్ల దీనితో చేసే సంక్లిష్ట శాస్త్ర చికిత్సలు ఖచ్చితత్వంగా ఉండి, సునిశిత విభాగాలను కూడా గుర్తిస్తుందన్నారు. దీని వల్ల రోగికి తక్కువ ఇబ్బంది కలిగించటం ఉంటుందని అన్నారు. ఐసిజి (ఫ్లోరోసైన్స్ గైడెడ్ ఇమేజింగ్) వల్ల ఫసరు నామం (బైల్‌డక్ట్), పసరు తిత్తి (గాల్ బ్లాడర్)లను వేరు వేరుగా ఖచ్చితంగా కనుగొనటం వల్ల కాంప్లికేషన్స్ తగ్గించవచ్చని అన్నారు. కేన్సర్‌కు సంబంధించిన శస్త్రచికిత్సలో దీనిని ఉపయోగించడం వల్ల కణజాలాల్లో సూక్ష్మ మైన విభేదాలను కూడా గుర్తించగలమన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ నెలవెళ్ళి అశ్విని మాట్లాడుతూ 3డి 4కె అధునాతన పరికరంతో అతి సంక్లిష్టమైన ఎండోమెట్రియో సిస్, పెద్ద ఫైబ్రాయిడ్స్, ట్యూబల్ రికైన లైజేషన్, లోపోరోస్కపి గైనకాలజిస్ట్ శాస్త్రం చికిత్సలు నైపుణ్యంగా చేయవచ్చని అన్నారు. ఏ ఇతర పరికరంలా లేని కచ్చితత్వం రూబీన్ 4కెలో ఉందని అన్నారు. యురాలజిస్ట్ డాక్టర్ డి.త్రివేది మాట్లాడుతూ యూరాలజీ సంబంధిత సర్జరీలలో ఈ పరికరంతో ఉన్న 3డి 4కె రిజల్యూషన్‌తో కీలకమైన కణజాలాలు, అవయవాలు అతి సులువుగా, స్పష్టంగా చూడగలమని అన్నారు. ప్రోస్టేట్ సర్జరీ, పార్టీల్ నేఫ్రెక్టమీ, రీ కానిస్ట్రాక్టివ్ సర్జరీలలో ఈ పరికరం అధిక ఫలితాలనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాపిటల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరీష్ మన్నే, అనస్థీషియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీధర్ పలువురు వైద్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సురేష్ కుమార్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణానికి చెందిన చిత్రకారుడు అల్లి చంద్రశేఖర్ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఒక పాప తన తల్లికి బహుమతి ఇస్తున్న దృశ్యాన్ని చిత్రీకరించిన చిత్రం పలువురిని ఆకట్టుకుంది.

ఇంద్రకీలాద్రిపై నృత్య కళార్చన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సనాతన ధర్మ ప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు గానూ సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత కనకదుర్గమ్మవారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో శనివారం సాయంత్రం 6.30 నుండి కూచిపూడి నృత్యప్రదర్శన ఏర్పాటు చేశారు. విజయవాడ నగరానికి చెందిన నర్తన డాన్స్ ఇన్‌స్టిట్యూట్ నృత్య విద్యార్థులు కనకదుర్గకు నృత్య కళార్చన నిర్వహించారు. నృత్యగురువు పి.మానస తేజ ఆధ్వర్యంలో నృత్య విద్యార్థులు తమ ప్రదర్శనలో భాగంగా పలు కీర్తనలకు 15 మంది లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు. ప్రదర్శన అనంతరం కళా బృందానికి అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలే అందజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.